మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

www.ntnews.com
/ntdailyonline

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 14.12.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+8 Pages: 12+8 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 169 ‖ వెల (Price) రూ.6.50 | విదియ


గురువారం, సూర్యోదయం: 6-37, సూర్యాస్తమయం: 5-43. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: విదియ రాత్రి 12-57 వరకు. నక్షత్రం: మూల ఉదయం 9-46 వరకు, తదుపరి పూర్వాషాఢ. వర్జ్యం: ఉదయం 8-17 నుంచి ఉదయం 9-47 వరకు, పునర్ వర్జ్యం: సాయంత్రం 6-45 నుంచి రాత్రి 8-14 వరకు. రాహుకాలం: పగలు 1-33 నుంచి పగలు 2-56 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-19 నుంచి ఉదయం 11-04 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-45 నుంచి పగలు 3-29 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 3-41 నుంచి తెల్లవారుజామున 5-11 వరకు.



లోక్‌సభలో బెంచీలపైనుంచి దుంకుతున్న దుండగుడు

# పొగసూరిన పార్లమెంటు భద్రత

## లోక్‌సభలోకి చొరబడ్డ దుండగులు.. పొగ వదిలి బీభత్సం



లోక్‌సభలో పొగ వదిలిన దుండగులను అదుపుకొనేందుకు యత్నిస్తున్న ఎంపీలు, అధికారులు

*భారత పార్లమెంటులో బుధవారం భారీ భద్రతా వైఫల్యం చోటుచేసుకున్నది. విజిటర్ పాస్‌లపై వచ్చిన ఇద్దరు దుండగులు లోక్‌సభ గ్యాలరీనుంచి సమావేశ ప్రధాన మందిరంలోకి దూకి బీభత్సం సృష్టించారు. పొగను వదులుతూ అలజడి రేపారు. సరిగ్గా 22 ఏండ్ల కిందట ఉగ్రదాడి జరిగిన డిసెంబర్ 13వ తేదీనే ఈ ఘటన చోటుచేసుకోవడంతో దేశం ఉలిక్కిపడింది. మరో ఇద్దరు వ్యక్తులు కూడా పార్లమెంట్ వెలుపల పొగ వదులుతూ ఆందోళన చేశారు. ఈ ఘటన నేపథ్యంలో కొత్త పార్లమెంట్‌లో భద్రతపై అనుమానాలు తలెత్తుతున్నాయి.*

- ప్రశ్నోత్తరాల టైంలో అసాధారణ ఘటన
- పార్లమెంట్ వెలుపల మరో ఇద్దరి నిరసన
- ఐదుగురి అరెస్టు.. మరొకరి కోసం గాలింపు
- నిందితుల్లో ఇద్దరికి బీజేపీ ఎంపీ పాస్‌లు!
- పార్లమెంటు రక్షణలో తీవ్రమైన లోపాలు
- 22 ఏండ్ల క్రితం పార్లమెంటుపై ఉగ్రదాడి
- మళ్లీ అదే రోజున దుండగుల బీభత్సం
- హోంమంత్రి రాజీనామాకు విపక్షాల పట్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 13: భారత పార్లమెంటు మరోసారి ఉలిక్కిపడింది. 22 ఏండ్ల క్రితం లష్కరే తోయిబా ఉగ్రవాదులు దాడి చేసిన డిసెంబర్ 13నే మళ్లీ పార్లమెంటుపై అసాధారణ ఘటన చోటుచేసుకొన్నది. నాడు ఉగ్రవాదులు పార్లమెంటు భవనం లోపలికి ప్రవేశించలేకపోయారు. కానీ, ఈసారి పక్కా ప్లాన్ ప్రకారం దుండగులు ఏకంగా లోక్‌సభ సమావేశ మందిరంలోకే చొరబడి భీతావహం సృష్టించారు. సందర్శకులుగా సభలోకి ప్రవేశించిన ఇద్దరు వ్యక్తులు.. గ్యాలరీ నుంచి దూకి ఒక రకమైన పసుపు రంగు పొగతో కూడిన గ్యాస్‌ను వదులుతూ హంగామా చేశారు. సభలో బెంచీలపై నుంచి దూకుతూ స్పీకర్ కుర్చీ వైపు వెళ్లేందుకు ప్రయత్నించి భయోత్పాతం సృష్టించారు. 'నిరంకుశం నశించాలి' అని పెద్దపెట్టున నినాదాలు చేస్తూ ఇద్దరూ సభా మందిరం మొత్తం పరుగులు పెట్టారు. ఇదే సమయంలో మరో ఇద్దరు వ్యక్తులు పార్లమెంట్ వెలుపల కూడా ఇదే విధమైన పసుపు రంగు పొగను వదిలి 7వ పేజీలో

# భూ వివాదాలపై కమిటీ

## కోనేరు రంగారావు కమిటీ తరహాలో ఏర్పాటు

**ధరణిపై సమగ్ర నివేదిక అందించండి.. సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు**



ధరణి పనితీరు, భూ సంబంధిత అంశాలపై సమీక్షిస్తున్న సీఎం రేవంత్, చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి తదితరులు

హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించేలా మార్గదర్శకాలను ప్రతిపాదించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ధరణి పనితీరు, భూ సంబంధిత అంశాలపై ఆయన గురువారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ధరణి పోర్టల్, భూ సంబంధ అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం, మంత్రులకు వివరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. భూ సంస్కరణలకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో వేసిన కోనేరు రంగారావు కమిటీ మాదిరిగానే ఇప్పుడు కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా కమిటీ ప్రతిపాదనలు ఉండాలని అన్నారు. కమిటీలో మంత్రులతోపాటు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు, రైతు ప్రతినిధులు, భూ సంబంధిత చట్టాల్లో నిష్ణాతులు సభ్యులుగా ఉండాలని స్పష్టం చేశారు. ధరణి పోర్టల్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాలపై సవివర నివేదిక అందజేయాలని సీఎస్‌ను ఆదేశించారు. సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# ధరణి ఉండాలె

- **అందులో లోపాలను సవరిస్తే చాలు**
- **మొత్తం తీసేయాల్సిన అవసరం లేదు**
- **ధరణి సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ బోర్డులు ఏర్పాటు చేయాలి**
- **మళ్లీ వీఆర్వో, వీఆర్‌ఏ వ్యవస్థ తేవాలి**
- **ఈ విషయాల్ని ముఖ్యమంత్రికి చెప్తా**
- **కాంగ్రెస్ ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి వెల్లడి**



జగిత్యాల, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): ధరణిలో కొన్ని లోపాలున్నా ఆ పోర్టల్‌ను పూర్తిగా రద్దుచేయాల్సిన అవసరం లేదని, లోపాలను సరిదిద్ది ధరణిని కొనసాగించాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి అన్నారు. పాలనాపరంగా రెవెన్యూశాఖ కీలకమైనదని.. వీఆర్వో, వీఆర్‌ఏ వ్యవస్థను రద్దు చేయడంతో గ్రామస్థాయిలో పాలన 2వ పేజీలో



యశోద దవాఖానలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను పరామర్శిస్తున్న మంత్రి తుమ్మల

# బీఆర్‌ఎస్ అధినేతకు ప్రముఖుల పరామర్శ

**యశోదలో కేసీఆర్‌ను కలిసిన గుత్తా, తుమ్మల, హీరో నాగార్జున**

హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను బుధవారం కూడా పలువురు ప్రముఖులు పరామర్శించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, శాంతా బయోటిక్ అధినేత వరప్రసాద్‌రెడ్డి, సినీనటుడు అక్కినేని నాగార్జున, మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, వీ శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, ప్రకాశ్‌గౌడ్, కాలేరు యాదయ్య, మాజీ ఎంపీ బీ వినోద్‌కుమార్ ఆయన సతీమణి డాక్టర్ మమత, వరంగల్ 2వ పేజీలో

# శాసనసభ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ ఏకగ్రీవం

- **నేడు అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం**
- **బీజేపీ మినహా అన్ని పార్టీల మద్దతు**
- **నాలుగు సెట్ల నామినేషన్ దాఖలు**
- **పాల్గొన్న రేవంత్, భట్టి, కేటీఆర్**



హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ తెలంగాణ రాష్ట్ర శాసన సభకు నూతన స్పీకర్‌గా వ్యవహరించనున్నారు. స్పీకర్ పదవికి నామినేషన్ల గడువు బుధవారంతో ముగిసింది. ఈ పదవికి ఆయన ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఎన్నిక లాంఛనమే. గడ్డం ప్రసాద్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయాన్ని ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ అధికారికంగా గురువారం ప్రకటించనున్నారు. అనంతరం గడ్డం చేత ఒవైసీ ప్రమాణ 2వ పేజీలో



సీఎం, మంత్రులకు

# సిగ్గులేదు

- కేరళ గవర్నర్ ఆరిఫ్ ఖాన్ తీవ్ర వ్యాఖ్యలు
- గవర్నర్ పచ్చి అవకాశవాది అని విజయన్ ధ్వజం
- గవర్నర్ గవర్నర్‌లా వ్యవహరించాలని హితవు
- ప్రభుత్వం, రాజ్‌భవన్ మధ్య ముదిరిన వివాదం

10

# ఓపీఎస్‌తో అభివృద్ధికి ముప్పు

- ప్రాజెక్టులపై ప్రభుత్వ వ్యయం తగ్గుతుంది
- భవిష్యత్తు తరాల ప్రయోజనాలకు భంగం
- భారతీయ రిజర్వు బ్యాంకు నివేదిక హెచ్చరిక

7

# రుణమాఫీ ఏదీ?

## అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామన్నారుగా!

- రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామన్నారు
- ఆర్థిక పరిస్థితి తెలియకుండానే అలవికాని హామీలు
- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణమాఫీ చేస్తామని చెప్పిందని, రైతులంతా రుణమాఫీ ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు తెలిపారు. బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలోని బీఆర్‌ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, ఆ పార్టీ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి అనేక హామీలు ఇచ్చారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయం పరిగణనలోకి తీసుకోకుండానే ఉన్నవి, లేనివి మ్యానిఫెస్టోలో పెట్టి అలవికాని హామీలు ఇచ్చారని విమర్శించారు. ఎన్నికల ముందు వరకు రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్ నేతలు డిసెంబర్ 3న.. అధికారంలోకి వచ్చిన మరుక్షణమే రైతుబంధు రూ.15 వేలు ఇస్తామని చెప్పారని, దీనిపై ఇప్పటికీ స్పష్టత లేదని చెప్పారు. రూ.2 లక్షల రుణమాఫీ కూడా తక్షణమే చేస్తామని చెప్పారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ కొలువుదీరిన తర్వాత జరిగే తొలి క్యాబినెట్‌లోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామన్నారని, కానీ, ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదని నిలదీశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఒక్కటే చేశారని, కాంగ్రెస్ చెప్పిన మహాలక్ష్మి పథకంలో ప్రతి మహిళకు రూ.2,500 ఇస్తామని, గ్యాస్ సిలిండర్ రూ.500కే ఇస్తామని కూడా ఉన్నాయని, వాటి ఊసేలేదని అన్నారు. యువతులందరికీ ఉచితంగా 2వ పేజీలో




# సొంత పన్నుల్లో తెలంగాణ అగ్రపథం


- **రాష్ట్ర రాబడిలో 73 శాతం సొంత పన్నులే..**
- **కేసీఆర్ సంస్కరణల ఫలితంగానే ఆర్థిక వృద్ధి**
- **అప్పుల కట్టడిలోనూ ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం**
- **మన తర్వాతే మహారాష్ట్ర, హర్యానా, తమిళనాడు**
- **రాబడులు - ఆర్థిక సామర్థ్యంపై ఆర్బీఐ నివేదిక**

హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ): తెలంగాణ.. దశాబ్దాల చీకట్లను తొమ్మిదేండ్లలోనే చీల్చుకొని వెలుగుల వైపు పరుగులు తీసింది. స్వరాష్ట్రం సిద్ధిస్తే పరిపాలనే చేతకాదన్నోళ్లకు సుపరిపాలనంటే ఎట్లుంటదో ప్రత్యక్షంగా చూపింది. 'ఆర్థికమంటే వాళ్లకేం తెలుసు' అన్నోళ్లకే ఆర్థిక రంగంలో పాఠాలు బోధించేస్థాయికి ఎదిగింది. ఇదంతా... శతాబ్దాల చరిత్రేం కాదు. ఈ అద్భుతమంతా కేవలం తొమ్మిదేండ్లలోనే తెలంగాణ సాధించిన 4వ పేజీలో











# రాష్ట్రంపై చలిపంజా

- రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రత
- గణనీయంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- రాజేంద్రనగర్‌లో 12.5 డిగ్రీల నమోదు
- మరో మూడు రోజులు ఇదే పరిస్థితి

5



గిరిజన వర్సిటీ బిల్లుకు

# పార్లమెంట్ ఆమోదం

- రాష్ట్రపతి ఆమోదం అనంతరం వర్సిటీ ఏర్పాటు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడి

4